AP 4PG 04 03 2025 TUESDAY qxp_Layout 1 04-03-2025 05:29 AM Page 1




అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 04 - 03 - 2025

# హంద్రీనీవా లైనింగ్ పనులను ఆపండి ఎంపీపీ నారాయణరెడ్డి

- కూడేరు మండలంలో బీడుగా మారనన్న లక్షల ఎకరాలు
- హంద్రీనీవా లైనింగ్ (కాంక్రీట్) కమిషన్ల కోసం
- రైతులను అన్యాయం చేస్తారా..!
- లైనింగ్ కాంక్రీట్ పనులతో భూగర్భ జలాల అడుగంటే ప్రమాదం
- దాదాపు 35 కిలోమీటర్ల మేరా హంద్రీనీవా లైనింగ్ పనులు
- మండల పరిధిలోని పంట పొలాలతో బీడుగా మారనన్న పలు గ్రామాలు



కూడేరు, మార్చి 3 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం , లోని జీడిపల్లి రిజర్వాయర్ హంద్రీనీవా ద్వారా కూడేరు మండలంలోని ప్రజల దాహార్తిని తీరుస్తూ వేలాది ఎకరాల రైతుల సాగునీటి కల్పతరువుగా నిలిచింది. ఇటీవల కూటమి ప్రభుత్వం జీడిపల్లి రిజర్వాయర్ హంద్రీనీవా కాలువకు 1000 కోట్ల టెండర్ తో లైనింగ్ (కాంక్రీట్) పనులకు ముహూర్తం ఖరారు చేయడంతో హంద్రీనీవా పరివాహక ప్రాంతాల రైతుల పరిస్థితిని బాధ్యత రాహిత్యంగా మార్చబోతోందిని ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు.హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులు గత 15 సంవత్సరాలుగా జీడిపల్లి రిజర్వాయర్ నుండి హెచ్ ఎన్ ఎస్ ఎస్ పై ఆధారపడే వేలాది ఎకరాలలో వరి,వేరుశనగ, పండ్ల తోటలు సాగు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో లైనింగ్ కాంక్రీట్ పనులను మొదలు పెట్టడంతో వేలాది ఎకరాలు, పంట పొలాలు లక్షల మంది రైతులును నిరాశ్రయులను చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనిపిస్తోందని, హంద్రీనీవాక పరివాహక ప్రాంతంలో లక్షల ఎకరాలకు సాగుకు నీరు అందక భూగర్భ జలాలు అడగంటి పంటలు నష్టపోయే ప్రమాదం పొంచి ఉందని లక్షల ఎకరాలు బీడుగా మారబోతోందని ఎంపీపీ నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. హంద్రీనీవా సాగునీరు పరివాహక ప్రాంతమైన జీడిపల్లి నుండి మొదలు కూడేరు మండలం ఎం ఎం హళ్లి, జయపురం, చోళ సముద్రం,పి. నారాయణపురం, కరుట్లపల్లి, తిమ్మాపురం వరకు దాదాపు 34 కిలోమీటర్ల మేరా హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ పనులకు శ్రీకారంతో మండలంలోని పలు గ్రామాలు రైతులు పంట పొలాలు బీడుగా మారే అవకాశం ఉందిని ఎంపీపీ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజనేయులు, సోమవారం రోజున ఆయా ప్రాంత రైతులతో చర్చించారు. కూడేరు మండల హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులతో కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు ఆలోచనలు గురించి (అనాలోచిత నిర్ణయాల) వల్ల లైనింగ్ పనులతో పొంచి ఉన్న ప్రమాదాన్ని రైతులకు వివరించారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ పరివాహక ప్రాంత రైతులు ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన ఆలోచనలను రైతుల గమనిస్తూనే ఉన్నారని హంద్రీనీవా లైనింగ్ కాంక్రీట్ పనులను, కమిషన్ల కోసమే చేపట్టడంతో హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతుల సాగునీటికి అడ్డుకట్ట వేస్తున్నట్టు కనిపిస్తోందని రైతుల ప్రతి ఒక్కరు ఇది గమనించాలని ఆయన అన్నారు. మరి ముఖ్యంగా గతంలో వైఎస్ఆర్సిపి హంద్రీనీవా సాగునీటి జలాల కోసం, రైతుల పంట పొలాల సాగునీరు కోసం, బెలుగుప్ప మండలం కేంద్రంలో ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో "జలజాగరణ దీక్ష" పేరుతో వేలాది మంది రైతులతో కలిసి దీక్షలు చేసి జీడిపల్లి రిజర్వాయర్ కు రైతులు సాగు కోసం "జల జాగరణ" దీక్షకు మద్దతుగా కృష్ణా జలాలను తీసుకురావడం అందరికీ విధేయతమే. అలాంటిది కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన పోరాడకుండా హంద్రీనీవా పరివాహకు ప్రాంత రైతుల గురించి ఏమాత్రం ఆలోచించకుండా కేవలం హంద్రీనీవా కాంక్రీట్ లైనింగ్ పనుల కమిషన్ల కోసమే రైతుల అన్యాయం చేస్తుందని ఎంపీపీ నారాయణరెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి హంద్రీనీవా లైనింగ్ పనుల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఎంపీపీ నారాయణ రెడ్డి అన్నారు. అందుకే హంద్రీనీవా పరివాహక ప్రాంత రైతులకు భవిష్యత్తులో భూగర్భజలలు అడుగంటి పోయి సాగునీరు అందకు నిరాశ్రయులుగా మారే ప్రమాదం పొంచి ఉందని రైతులు ప్రతి ఒక్కరూ లైనింగ్ పనులను అడ్డుకోవాల్సిన సమయం ఆసన్నమైందని కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే హంద్రీనీవా ప్రధాన కాలువ ను వెడల్పు చేసి పిల్ల కాలువల ద్వారా రైతులకు నీరున అందించి తర్వాత లైనింగ్ పనులు చేసుకోవాలని ఎంపీపీ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజనేయులు హెచ్చరించారు.

# డంపింగ్ యార్డ్ ను తొలగించండి:- సిపిఎం



అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)

అనంతపురం నగరానికి ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ఈరోజు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారిని, నగర మేయర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రాజీవ్ కాలనీ సర్పంచ్ ఆశాభీ మాట్లాడుతూ రాజీవ్ కాలనీ పంచాయతీలో ఉన్న ప్రజలందరూ ఈ డంపింగ్ యార్డ్ వలన తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున ఈ డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి తొలగించాలని కోరారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వీరనారప్ప గారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి విషపూరితమైన గాలి,దుర్వాసన వచ్చి పిల్లల ప్రాణాలకు హానికరంగా మారిందని కావున ఈ డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలించాలని కోరారు. లెక్చరర్స్ కాలనీ ప్రెసిడెంట్ ఆర్ ఐ ఓ కిష్టప్ప గారు, సురేష్ ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ భాస్కర్, టి వీరా రెడ్డి, బాలకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఉన్నతమైన ఉద్యోగాల్లో ఉండి రిటైర్డ్ అయిన మేము వచ్చిన సొమ్ముతో ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని ఇండ్లు కట్టుకొని ఉంటే ఈ డంపింగ్ యార్డ్ నుండి కలుషితమైన గాలి, దుర్వాసన రావడంతో మా ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నది. కావున ఈ డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఈ డంపింగ్ యార్డ్ సమస్యను వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కమిషనర్ గారు మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్, టిడిపి నాయకులు రసూల్, రాజీవ్ కాలనీ ఉపసర్పంచ్ మసూద్, సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ముర్తుజా,సీన ,వెంకటేష్,
ఓబిలేష్, లతీఫ్ ,ఎర్రి స్వామి, వరలక్ష్మి, నూరుల్లా,అనిల్ ,ఇస్మాయిల్ , రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు ఆలోచన తీరు మారాలి


- వైసీపీ వారికి మేలు చేయొద్దు అనడం సరికాదు.
- పార్టీలకు అతీతంగా సంక్షేమం అందించిన ఘనత వై ఎస్ జగన్ ది
- నగర మేయర్ మహమ్మద్ వసీం.



అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదు అంటూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు మాట్లాడటం తగదని ఆయన ఆలోచన తీరు మారాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.నేడు అందుకు భిన్నంగా కూటమి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగ పాలన కొనసాగుతోందన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు కులాలు మతాలు పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా డిబిటి, నాన్ డీబీటీ ద్వారా రూ.4 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల అకౌంట్ లలో నగదు జమచేసారన్నారు.నేడు అందుకు భిన్నంగా వైసీపీ వారికి మేలు జరగకూడదు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం సరైంది కాదన్నారు. వైసీపీ కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తారని కొందరికి మాత్రమే పథకాలు ఇస్తాననడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత ఎనిమిది నెలల నుంచి పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టలేదంటూ అందుకే సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేకపోయామన్నారు. ఇటీవల పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడంతో సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తారని బడ్జెట్ పై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని అయితే బడ్జెట్ లో కేటాయింపులు చూసి ప్రజలకు నిరాశ కలిగించిందన్నారు.సూపర్ సిక్స్ తోపాటు 143 హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే ఏ ఒక్క హామీని అమలు చేయకుండా పరిపాలన కొనసాగుతున్న తీరు ప్రజలంతా గమనించాలన్నారు.బడ్జెట్ లో కోతలు చూస్తుంటే వైసీపీ శ్రేణులకు సంక్షేమ పథకాలను దూరం చేసే ప్రయత్నం జరుగుతోందేమో అన్న అనుమానాలు సీఎం చంద్రబాబు నాయుడు మాటలు చూస్తే తెలుస్తుందన్నారు.గతంలో ముఖ్యమంత్రి గా పని చేసిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సిఎమ్ఆర్ఎఫ్ నిధులు ఎక్కువగా టీడీపీ నేత ఎర్రబెల్లి దయాకరరావు పొందారని,వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో కూడా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల వరకే రాజకీయాలు అన్న రీతిలో వ్యవహరించారన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని వర్గాలకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఉరవకొండ చౌక దుకాణాల్లో చక్కెర,కందిపప్పు, హాంఫట్ - చోద్యం చూస్తున్న రెవెన్యూ సివిల్ సప్లైస్ అధికారులు



ఉరవకొండ, మార్చి 3 (అనంత ప్రభ)

ఉరవకొండలో గత కొన్ని నెలలుగా అస్తవ్యస్తంగా పౌర సరఫరా పంపిణీ సాగుతోంది. కొన్ని చౌక దుకాణాల్లో చక్కెర కందిపప్పు పంపిణీ చేస్తున్నారు. మరికొన్ని చౌక దుకాణాల్లో చౌక బియ్యం మాత్రం సరఫరా చేసి చక్కెర కందిపప్పు హాంపట్ అనిపిస్తున్నారు

- తమకు కందిపప్పు చెక్కర ఇవ్వటం లేదంటూ బాధిత లబ్ధిదారులు చౌక దుకాణదారులను నిలదీయగా మీకు ఇష్టం వచ్చిన వారికి ఫిర్యాదు చేసుకోండి అని హెచ్చరిస్తున్నారని బాధితులబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..
- ఆలస్యంగా చౌక దుకాణదారుల వద్దకు వెళితే చౌక బియ్యం కూడా లేవంటూ దుకాణా దారులు కాశీ మజిలీ, కాకమ్మ కథలు చెబుతున్నారని బాధితులు మండిపడ్డారు.
- ఉరవకొండలో కొన్ని చౌక దుకాణాలతో పాటు మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో ఇష్టారాజ్యంగా పౌరసరఫరా చేస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాసిల్దార్ సివిల్ సప్లై ఉప తాసిల్దార్లు చోద్యం చేస్తున్నారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
- మంగళవారం నుంచి 11వ తేదీ వరకు శ్రీ కరిబసవ స్వామి బ్రహ్మరథోత్సవ వేడుకలను భక్తులు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వేడుకలను తిలకించడానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు బంధువులు ఇళ్ళకు వస్తారు. పేద బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన నిత్యావసర సరుకులు అందకపోవటంతో కొందరు పస్తులు ఉండాల్సి వస్తోంది. మరికొందరు అప్పొ,సప్పొ చేసి బియ్యం,చక్కెర కొనాల్సిన దుస్థితి దాపురించింది. చౌక దుకాణాల నిత్యావసరాల కోత విధింపు పై పునరుద్ధరణ చర్యలు చేపట్టి సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను,ప్రభుత్వాన్ని బాధిత లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు

# ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కార్యక్రమం


వినికిడి లోపం గల ఇద్దరు పిల్లలకు

అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)

ఈరోజు ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కేంద్రం కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనంతపురం నందు జిల్లా వైద్యశాఖ అధికారి మరియు సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. జి. నారాయణస్వామి బర్త్ డిఫెక్ట్ మాసోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పించి తదుపరి వినికిడి లోపం గల 11 మంది పిల్లలకు వినికిడి యంత్రాలను అందించడమైనది డా" నారాయణస్వామి మాట్లాడుతూ ఈ త్వరిత చికిత్స కేంద్రం నందు అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు పుట్టుకతో వచ్చు లోపాలను త్వరితంగా సకాలంలో గుర్తించి అవసరమైన వారికి చికిత్సలు, వినికిడి యంత్రాలు మరియు రిహబిలిటేషన్ ఇవ్వడం జరుగుతోందన్నారు .

ఈ కార్యక్రమం ప్రారంభమైన 2017 సంవత్సరం నుంచి ఈ చికిత్స కేంద్రం నందు 4298 పిల్లలకు వినికిడి లోప సమస్య ఉన్నట్లు గుర్తించడం జరిగింది . అందులో బెరా పరికరం ద్వారా 1937 మందిని ,పి టి ఏ పరికరం ద్వారా 1337 మందిని మరియు ఓఏఈ ద్వారా 974 మందిని పరీక్షించడం జరిగినది .ఈ సంవత్సరం 2024-25 లో
పుట్టుకతో వినికిడి లోపం గల 344 మంది పిల్లలను గుర్తించి 11 మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూపాయలు 18000 విలువ గల వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించాము. అంతేకాకుండా ఐదేళ్ల లోపు వయస్సు గల తీవ్రమైన వినికిడి లోపం గల ఇద్దరు పిల్లలకు ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే సర్జరీ చేయించి వినికిడి లోపాన్ని నివారించాము.

తదుపరి ENT HOD Dr రాజేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా త్వరిత చికిత్స కేంద్రం పుట్టుకతో వచ్చు లోపాలు గల పిల్లలకు సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా ఎంతో మంది పిల్లలను శాశ్వత వికలాంగులు కాకుండా నివారిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిఈ ఐ సి- మేనేజర్ రజిత, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. శ్రీవిద్య ,ఆడియాలజిస్ట్ గీత, మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారందరికీ శ్రీ ఆలంబన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా భోజన సదుపాయం కల్పించారు.


# జిల్లా పోలీసు కార్యాలయం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కు 72 పిటీషన్లు



అనంతపురం, మార్చి 3 (అనంత ప్రభ)

జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ 72 పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో ఈరోజు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలమూలల నుండీ ప్రజలు విచ్చేసి తమ సమస్యలపై స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల గొడవలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు పాల్గొని పిటీషన్లు చూశారు

# చకచకా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పూర్తి



ఉరవకొండ, మార్చి 3 (అనంత ప్రభ)

గవి మట సంస్థానంలో శ్రీ చంద్రమౌళి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 4 నుంచి 11వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు సాగుతాయి. ఈ క్రమంలో బ్రహ్మ రథానికి కంకణ ఏర్పాట్లు, సమాధి క్షేత్రంలో గుడి గోపురాలకు రంగులు ఏర్పాటు చేస్తున్నారు. ఇదే క్రమంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

భక్తులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ ఒకవైపు, మరోవైపు గోడపత్రికలు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు వెనుకవైపుల అంటించి ప్రచారంలో పనుల్లో సిబ్బంది తలమునకలయ్యారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యోగులుగుగ్గిళ్ళ గోపి, యేళ్ల నారాయణస్వామి, రఘు గణేష్,తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 04 03 2025 TUESDAY qxp_Layout 1 04-03-2025 05:29 AM Page 2



# విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించండి పరిటాల శ్రీరామ్ కు ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి



ధర్మవరం, మార్చి 3 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ గారికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మదనపల్లి నుండి ధర్మవరం వెళ్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడైపోయిన విద్యుత్ పోల్స్, విద్యుత్ లైన్లు మార్చాలని, లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వీదులలో మరికొన్ని అదనపు విద్యుత్ పోల్సు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటి సమస్యను సైతం పరిష్కరించాలని, గాండ్లవారిపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి, వలిమిచెర్లోపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లి కి లింక్ రోడ్ సౌకర్యం కల్పించాలని వినతులు ఇచ్చారు. గ్రామస్తుల విజ్ఞప్తులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు..

# సచివాలయం, ఆరోగ్య ఉపకేంద్రం తనిఖీ



ఉరవకొండ, మార్చి 3 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలంలోని చిన్న ముస్టురు గ్రామంలో ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి సచివాలయాన్ని ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ తో కలిసి వైద్య ఆరోగ్య సిబ్బంది చిన్న ముస్టురు గ్రామంలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. ప్రజలకు మరి ముఖ్యంగా మహిళలకు వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జాతీయ కీటక జనిత కార్యక్రమం నియంత్రణ కరపత్రాలను ఉదయం నుంచి సాయంకాలం వరకు చిన ముస్టురు, పెద్ద ముస్టురు గ్రామాలలో ఇంటింటికి పంపిణీ చేశారు. అపరిశుభ్రత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. దోమల నివారణకు అప్డేట్ ద్రావణాన్ని మలేరియా వర్కర్ల చేత స్ప్రేయింగ్ చేయించారు. సచివాలయం తనిఖీ చేస్తున్న ఉరవకొండ డివిజన్ మలేరియా అధికారి భక్తుల కోదండరామిరెడ్డి.

# శింగనమల సీఐ ని కలిసిన ఎంపీడీఓ భాస్కర్ రాయల్




శింగనమల, మార్చి 3 (అనంత ప్రభ)
శింగనమల సీఐ కౌలుట్లయని శింగనమల మండల ఎంపీడీఓ భాస్కర్ రాయల్ గౌరవ ప్రదంగా కలవడం జరిగింది.శింగనమల మండల అభివృద్ధికి పోలీస్ శాఖ వారు సహకరించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీఓ,సీఐ తెలియజేయడం జరిగింది.

# గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం మాజీ ఎమ్మెల్యే.



గుంతకల్లు, మార్చి 3 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డిని సోమవారం రోజున ఆయన నివాసము నందు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అనారోగ్య రీత్యా శాస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నా వై వెంకట్రామిరెడ్డిని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పరామర్శించడం జరిగింది. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా రాజకీయాల గురించి చర్చించడం జరిగింది..

# శ్రీ సంగమేశ్వర దేవస్థానం నూతన రథము నిర్మాణం కొరకు విరాళాన్ని అందజేసిన దాతలు



కూడేరు, మార్చి 3 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణం కొరకు సహాయ సహకారాలు అందించడానికి కూడేరు గ్రామ నివాసులు అయినా బొమ్మినేని ఎర్రిస్వామి ఫిబ్రవరి 26న తేదీన 1 లక్ష రూపాయలను విరాళాన్ని అందజేయగా సోమవారం రోజున అదే కూడేరు గ్రామ నివాసి అయిన ఆలయ మాజీ ధర్మకర్త రామదుర్గం క్రిష్టప్ప 50116/రూపాయలను, మరియు బట్టల దుకాణదారులు ఎస్. తులసమ్మ భర్త ఎస్ . పాప నాయుడు పేరు మీదుగా బట్టల దుకాణదారుడు ఎస్. సుధాకర్ నాయుడు 25116 రూపాయలను నూతన రథ నిర్మాణానికి గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలకు ఆలయ సన్నిధిలో అందజేశారు. అదేవిధంగా శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథోత్సవము నిర్మాణం కొరకు భక్తులు విడివిడిగా విరాళాలను అందజేస్తున్నారు, ఈ సందర్భంగా ఆలయ మాజీ ధర్మకర్త రామదుర్గం క్రిష్టప్ప మరియు సుధాకర్ నాయుడు లు మాట్లాడుతూ శ్రీ సంగమేశ్వర స్వామి భక్తుడిగా నూతన రథ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా ఆలయ మాజీ ధర్మకర్త రామదుర్గం కృష్ణప్పకు మరియు బట్టల వ్యాపారి దుకాణదారుడైన ఎస్ సుధాకర్ నాయుడు లకు ఆలయ సన్నిధిలో శాలవాలు కప్పి పూలహారాలతో అభినందించారు.వీరి కుటుంబ సభ్యులకు శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,రథ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాల్సిందిగా వారు తెలియజేశారు

# శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మమ్మ



కూడేరు, మార్చి 3 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని సంగమేశ్వరస్వామి దేవస్థానం ఆవరణంలోమహిళా భక్తులకు మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న మహిళలు అలాగే స్నానపు గదులు లేవని, రాత్రి వేళల్లో దేవాలయం వద్ద నిద్రించే సమయంలో ఆరుబయట నిద్రిస్తున్నామని, రక్షణ లేని విషయం భాధాకరమన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఆమె తెలియజేశారు,తమ వద్ద ప్రభుత్వ నిధులతో రూ.3 లక్షలు రూపాయలు నిధులు ఉన్నాయని కూడేరు ఎంపిటిసి తోపుదుర్తి వెంకటలక్ష్మి భర్త తోపుదుర్తి రామాంజనేయులు దేవాదాయ శాఖ ఈఓ రమేష్ బాబుతో మాట్లాడారు. ఈ సంధర్భంగా ఈఓ తెలియజేస్తూ ఎండోమెంట్ ఈవోగా ఎక్కడ నిర్మించాలనేది పరిశీలించి మార్కింగ్ చూపిస్తామని అలాగే వెంటనే స్నానము గదులు, మరుగుదొడ్లు నిర్మిస్తామని ఎంపిటిసి భర్త ఆలయ అధికారి ఈఓ రమేష్ బాబు తెలియజేశారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దారు గుంతకల్ డిఎస్పి




కూడేరు, మార్చి 3 (అనంత ప్రభ)
కూడేరు మండలం కమ్మూరు గ్రామం సమీపంలో ఆదివారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంపై వివిధ శాఖల అధికారులు పరిశీలన జరిపారు.కూడేరు మండలం కమ్మూరు గ్రామం సమీపంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో ఒక కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొనడంతో ముగ్గురు అక్కచెల్లెళ్ళు, మూడు నెలల పసికందు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించింది. ప్రమాద స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించింది.
దీనిలో భాగంగా సోమవారం ఉదయం తహాశీల్దారు మహబూబ్ బాషా జిల్లా రవాణా అధికారి వీరరాజు, మోటారు వాహన తనిఖీ అధికారి మనోహర్ రెడ్డి, జాతీయ రహదారుల డివిజన్ ఇంజనీర్ రాధిక, గుంతకల్లు డివిజన్ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడారు.
ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పాఠశాలల్లో ప్రహరీగోడల నిర్మాణాలు చేపట్టాలని , మౌలిక సదుపాయాల కల్పనపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కోరిన ఎమ్మెల్యే శింగనమల బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మార్చి 3 (అనంత ప్రభ)
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటము ఆడిందని పేర్కొన్నారు. నాడు-నేడు కార్యక్రమం కింద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, పనులు పూర్తి చేయకుండా సగంలో ఆపేసారని తెలిపారు. స్కూల్స్ కు వైసీపీ పార్టీ రంగులు వేసి నిధులన్నీ దుర్వినియోగం చేశారు.
శింగనమల నియోజవర్గంలోని ప్రభుత్వ స్కూళ్లలో దాదాపు 35 స్కూళ్లకు కాంపౌండ్ గోడలు లేవని పేర్కొన్నారు. కొన్ని స్కూళ్లకు గోడలు ఉన్న లేనట్లే నని, ఎందుకంటే ఆ గోడలు ఎప్పుడు ఏ టైం కు కూలిపోతాయో తెలియని పరిస్థితి దాపురించిందని చెప్పారు. ముఖ్యంగా కేజీబీ గర్ల్స్ స్కూళ్లలో కనీసం 5 అడుగుల ప్రహరీ గోడలు, ఫెన్సింగ్ లేకపోవడంతో ఆకతాయిలు జూదము ఆడడం, మద్యం సేవించే పరిస్థితితో బాలికలకు రక్షణ లేదని వాపోయారు. పాఠశాల ఆవరణంలో కుక్కలు, పాములు, పశువులు సంచరిస్తూ, కాంపౌండ్ లో అపరిశుభ్రత నెలకొందన్నారు. వర్షాకాలంలో చెత్తా చెదరాలతో కూడిన నీరు పాఠశాల ఆవరణంలోకి రావడంతో విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మౌలిక సదుపాయాలు లేనందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపడం లేదని తెలిపారు.
ఈ నేపథ్యంలో స్కూల్ కాంపౌండ్ వాల్స్ ఎ కాకుండా, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, టాయిలెట్స్ ఏర్పాటు, అలాగే భద్రత కొరకు సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సభాపతి ద్వారా విద్యా శాఖ మంత్రి లోకేష్ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కోరారు. ముఖ్యంగా దేశంలో నే మొట్టమొదటి సరిగా మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ ను రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ లో ఏర్పాటు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులు ద్వారా సమస్యలు తెలుసుకునేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి లోకేష్ సభాపతి ద్వారా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అభినందనలు తెలియజేశారు.

# సంజీవరెడ్డి స్టేడియం క్రీడలకు ఇవ్వాలి



తాడిపత్రి, మార్చి 3 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో 60 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సంజీవరెడ్డి స్టేడియంను వెంటనే ప్రభుత్వము స్పందించి అన్ని క్రీడలు ఉచితంగా ఆడుకునే విధంగా చూడాలని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్రీడలు ఆడే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని క్రీడాకారులందరూ రోడ్ ఎక్కుతామని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెటర్న్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి హెచ్చరించారు
ప్రభుత్వము జిల్లాలోని ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంటనే చొరవచూపి సంజీవరెడ్డి స్టేడియం సమస్యను వారం లోపు పరిష్కరించాలని పరిష్కరించకపోతే పోరాటం తప్పదని ఇప్పటికే హెూం మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లామని మచ్చ రామలింగారెడ్డి అన్నారు
అనంతపురం నగరానికి ఉన్న ఏకైక స్టేడియం సంజీవరెడ్డి స్టేడియం అని గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పోలీసులు విచిత్రంగా వ్యవహరిస్తున్నారని క్రీడలే ఉండకూడదు అన్నట్లు మాట్లాడుతున్నారని ఇది మంచి పరిణామం కాదని మచ్చ రామలింగారెడ్డి అన్నారు
పోలీసుల దగ్గరుండి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసి అందులోని ఫర్నిచర్ ని పడేయడమేంటని ఇది దేనికి సంకేతం అని మచ్చ రామలింగారెడ్డి నిలదీశారు
రాత్రికి రాత్రి వాలీబాల్ కోర్టుని జెసిబి లు పెట్టి తొలగించడం ఏంటని వాలీబాల్ క్రీడాకారులు సొంత డబ్బుతో ఏర్పాటు చేసుకున్న కోర్టులను ధ్వంసం చేయడమేంటని వీటిపై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వము పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు
పోలీసులు ట్రైనింగ్ చేయడానికి లోపల ఇంకా రెండు మైదానాలు ఉన్నాయని లక్ష్మీ నగర్ ఆనుకొని రెండు మైదానాలు ఉన్నాయని అదేవిధంగా ఆఫీస్ అనుకోని హాకీ మైదానము మళ్లీ ట్రైనింగ్ మైదానం ఉన్నాయని లోపల చాలా మైదానాలు ఉన్నప్పటికీ పోలీసులు కావాలని ట్రైనింగు కు స్టేడియం అవసరముందని చెప్తున్నారని ఇది మంచి చర్య కాదని ప్రభుత్వం స్టేడియం పై పూర్తి స్థాయిలో విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని మచ్చ రామలింగారెడ్డి అన్నారు
అన్ని క్రీడలు ఆడుకునే విధంగా సంజీవరెడ్డి స్టేడియంలో ఎటువంటి డబ్బులు వసూలు చేయకుండా ఉచితంగా ఆడే అవకాశాన్ని కల్పించాలని మచ్చ రామలింగారెడ్డి ఒలంపిక్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నామని అన్నారు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి సొంత జిల్లా అనంతపురంలో క్రీడలు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా క్రీడా స్టేడియం ను అనంతపురంలో నిర్మించారు. వెనుకబడ్డ అనంతపురం జిల్లాలోని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తయారు చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటైనదే సంజీవరెడ్డి స్టేడియం. ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండాలని నగరం నడిబొడ్డున స్టేడియంని నిర్మించారు. అని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు
50 సంవత్సరాలకు పైగా అసోసియేషన్, సీనియర్ క్రికెటర్లు సొంత డబ్బులతో స్టేడియంలో భవనం నిర్మించుకున్నారని స్టేడియం 50 సంవత్సరాలకు పైగా అన్ని క్రీడా సంఘాలు, క్రికెట్ సంఘాలు, ఇతర క్రీడాకారులు నిత్యం సాధన చేస్తూ ఎంతోమంది జాతీయ అంతర్జాతీయ క్రికెటర్ ను తయారుచేసిన ఘనత సంజీవరెడ్డి స్టేడియంకు ఉంది. అటువంటి సంజీవరెడ్డి స్టేడియం ఇప్పుడు పోలీసుల ఆధీనంలోకి తీసుకొని ప్రతి క్రీడా కార్యక్రమానికి డబ్బులు వసూలు చేస్తున్నారు. స్టేడియంలో ఏ క్రికెట్ మ్యాచ్ జరగాలన్న, ఏ క్రీడలు నిర్వహించాలన్న పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండడంతో అనంతపురం నగరంలో క్రీడాభివృద్ధి కుంటుపడుతోంది అని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

సంజీవరెడ్డి స్టేడియంలో చివరకు వాకింగ్ చేయాలన్న వాకర్ల పేరుతో పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండటంతో స్టేడియం సామాన్యుల కు అందుబాటులో లేకుండా తయారైంది. ఒకవైపు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తామని చెబుతూనే మరోవైపు క్రీడా సంఘాల నుంచి క్రీడాకారుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తుండడంతో నిజమైనటువంటి క్రీడాకారులు క్రీడాభిమానులు స్టేడియంలో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన డబ్బుల వసూలు కార్యక్రమం స్టేడియంలో క్రీడా సంఘాలకు పెద్ద తలనొప్పిగా మారింది. రోజుకొక పోలీస్ అధికారి వచ్చి క్రీడా సంఘాల మీద పెత్తనం చేస్తుండడంతో క్రీడాభివృద్ధి కుంటుపడుతుంది జిల్లాలోని నగరంలోని ప్రజాప్రతినిధులు స్టేడియం పై దృష్టి పెట్టకపోవడంతో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.
1960లో ఇరానీ ట్రోఫీ మ్యాచ్ సంజీవరెడ్డి స్టేడియంలో నిర్వహించారు. అటువంటి ఘనత కలిగినటు వంటి స్టేడియంలో నేడు క్రికెట్ కనపడకూడదు అనే విధంగా డిఎస్పి కోటిరెడ్డి వ్యవహరించిన తీరు దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని మచ్చ రామలింగారెడ్డి అన్నారు
గతంలో అప్పటి సీనియర్ పోలీస్ అధికారుల ప్రోత్సాహం, అనుమతితో లక్షలాది రూపాయలు వెచ్చించి జిల్లా క్రికెట్ అసోసియేషన్, మహిళా క్రికెట్ అసోసియేషన్ భవనాలను సంజీవరెడ్డి స్టేడియంల నిర్మించడం జరిగింది. వాటిని కూడా బలవంతంగా ఖాళీ చేసి పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. ఇది క్రికెటర్లకు క్రీడాకారులకు మనోవేదనను కలుగజేస్తుంది.
ప్రస్తుతం రాయదుర్గం ఎమ్మెల్యేగా ఉన్న కాలవ శ్రీనివాసులు గతంలో అనంతపురం ఎంపీగా పనిచేసిన సమయంలో మహిళా క్రికెట్ అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దేశంలోనే మొట్ట మొదటి మహిళా క్రికెట్ కోసం అనంతపురం సంజీవరెడ్డి స్టేడియంలో భవనం నిర్మించడం జరిగింది.
మహిళ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడే ఈ భవనాన్ని సైతం ఖాళీ చేయమని పోలీసులు బలవంతం చేస్తున్నారు. సంజీవరెడ్డి స్టేడియంలో క్రికెట్ తో పాటు అన్ని క్రీడలకు ఉచితంగా ఆడుకునే అవకాశం కల్పించాలి.
సంజీవరెడ్డి స్టేడియంలో అన్ని క్రీడలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో క్రీడలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. స్టేడియంలో కలెక్టర్ అనుమతులు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలి. అని మచ్చ రామలింగారెడ్డి డిమాండ్ చేశారు
సంజీవరెడ్డి స్టేడియం సమస్యపై దృష్టి సారించింది క్రీడాకారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ రాష్ట్ర వెటర్నన్స్ క్రికెట్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు లేకపోతే ఆందోళన తప్పదని క్రీడాకారులందరినీ క్రీడా సంఘాల్ని కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని మచ్చ రామలింగారెడ్డి హెచ్చరించారు

# ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు పెన్స్ స్కేల్స్ పెన్సిల్ పంపిణీ చేసిన కోటేగంటి నబి రసూల్



తాడిపత్రి, మార్చి 3 (అనంత ప్రభ)
సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మరియు నూర్ భాషా ముస్లిం (దూదేకుల? సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విద్యార్థులకు పెన్స్ స్కేల్స్ పెన్సిల్ ఇవ్వడం మరియు విద్యార్థులు మంచి మార్కులతో పాస్ కావాలని తల్లిదండ్రుల ఆశలు మంచి మార్పుతో పాస్ అయి మంచి ఉద్యోగాలు తెచ్చుకోవాలని వారి ఆశయాలని నెరవేర్చాలని మాతృదేవోభవ పితృదేవోభవ గురుదేవోభవ అని కాలేజీలో ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అల్లా దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ కోటిగంటి నబి రసూల్

# మాధవరాజుల స్వామి వారికి పన్నేరు బండ్ల తో ప్రదక్షిణలు ఊరేగింపు కార్యక్రమం



ఆత్మకూరు, మార్చి 3 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సనప గ్రామంలో శ్రీ శ్రీ మాధవ రాజులు స్వామి వారికి మూడవరోజు ఉత్సవాలలో భాగంగా సోమవారం ఈరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు అలంకరణ తదితర పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం భక్తులు మొక్కుబడిగా ఉన్న వారు ఎద్దుల బండ్లు తో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

# నేడే సుంకులా పార్వతి దేవి రథోత్సవం.




ఉరవకొండ, మార్చి 3 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో వెలిసిన సుంకులా పార్వతి దేవి రథోత్సవం మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. రథోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో వివిధ రంగాలతో సుందరంగా అలంకరించారు. జిల్లా నలమూలల నుంచే కాక కర్ణాటక నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రథోత్సవానికి వచ్చే భక్తుల కోసం తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు

# రాకెట్ల తండాలో బాల్యవివాహాలు మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ ల నివారణపై అవగాహన కార్యక్రమం



ఉరవకొండ, మార్చి 3 (అనంత ప్రభ)
రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుటర్ ఎస్ ఎం డి షఫీ ఈ రోజు రాకెట్ల తాండాలోని అంగన్వాడీ కేంద్రంలో బాల్యవివాహాల మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీల వలన కలిగే అనర్థాలు గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాల వలన పిల్లల చదువు పాడవుతాయని, ముఖ్యంగా ఆడపిల్లలు స్వేచ్ఛ స్వతంత్రాలు కోల్పోయి ఇతరుల మీద ఆధార పడవలసి వస్తుందని ,ఉపాధి అవకాశాలు కోల్పోతారని వివరించారు. చిన్న వయసులోనే పెళ్లి కావడంతో టీనేజ్ ప్రెగ్నెన్సీ అంటే చిన్న వయసులో గర్భధారణ జరిగి శారీరిక మానసిక అనారోగ్యం పాలవుతారని, పుట్టబోయే పిల్లలు అనేక అనారోగ్యం సమస్యలు ఎదుర్కొంటారని తక్కువ బరువుతో పుట్టడం చనిపోయి పుట్టడం పుట్టాక చనిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి అని వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని
అబ్బాయి మరియు అమ్మాయి తల్లిదండ్రులు వివాహానికి హాజరైన అందరి పై కేసు నమోదు చేస్తారని కావున కావున ప్రతి ఒక్కరూ వివాహ వయస్సు పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్ ఏఎన్ఎం పద్మావతీ ,అంగన్వాడీ టీచర్ సుజ్జమ్మ మొదలైన వారు పాల్గొన్నారు

# భోగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..



పామిడి, మార్చి 3 (అనంత ప్రభ)
పామిడి పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయము నందు భోగేశ్వర స్వామి వారికి పాల్గుణ మాసం తొలి సోమవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం సర్వ అభిషేకాలు చేసి వివిధ రకాల పుష్పాలతో అర్చకులు స్వామివారిని అలంకరించడం జరిగింది. అనంతరం భక్తులకు దర్శనం కల్పించడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది..







# నేరేడుపండు ప్రయోజనాలు



నేరేడు పండుని ఆంగ్లంలో ఆప్రికాట్ అంటారు. శీతల ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది. ఆప్రికాట్ మరియు డ్రై ఆప్రికాట్ తినడం వలన అధిక మొత్తంలో మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన ఆహారంలో భాగంగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి అత్యంత మంచిది, అలాంటి డ్రై ఫ్రూట్స్ లో ఒకటి అయినా ఆప్రికాట్ ని ప్రతి రోజు తీసుకోవడం ఇంకా మంచిది.

ఆప్రికాట్ లో అధిక మొత్తంలో పోషక విలువలు మినరల్స్ ఉంటాయి, ఆప్రికాట్స్ లో స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. అందువలన ప్రతి రోజు ఆప్రికాట్ తీసుకోవడం వలన చాలా రకాల రుగ్మతలను దూరం చేసుకోవచ్చు.

## రక్తం పెరగడానికి నేరేడుపండు ఎలా ఉపయోగపడుతుంది ?

డ్రై ఆప్రికాట్ రక్తం పెరగటానికి చక్కగా పనిచేస్తాయి, ప్రతి రోజు ఆప్రికాట్ తినడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది, దీనిలో ఉండే కాపర్ ఇరాన్ గా శోషించబడుతుంది. వీటిలో ఉండే సెల్యులోస్ లాంటి పిచూ పదార్థాలు ఉండటం వలన శరీరంలోని నీటి స్థాయిని సమృద్ధిగా ఉంచడానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్స్ లోని స్థూల పోషకాలు

100 గ్రాముల ఆప్రికాట్స్ లో 260 గ్రాముల శక్తి ఉంటుంది, 0. 5 గ్రాముల fat ,60 గ్రాముల కార్బోహైడ్రేట్స్, పోటీన్స్ 3.5 గ్రాములు, 7.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

## ఆప్రికాట్స్ లోని సూక్ష్మ పోషకాలు

బీటా కెరోటిన్ 2163 మైక్రో గ్రాములు, విటమిన్ కె 3.1 మైక్రో గ్రామ్స్ , విటమిన్ ఇ 4.3 మిల్లి గ్రామ్స్, నియాసిన్ బి విటమిన్స్ 2. 5 మిల్లి గ్రాములు, పొటాషియం 1160 మిల్లి గ్రాముల ఆప్రికాట్ తో కంటి చూపు మెరుగుపడుతుంది

నేరేడు పండు లో విటమిన్ ఏ మరియు విటమిన్ సి లు అధికంగా ఉంటాయి, విటమిన్ ఏ వలన దృష్టి మందగించడం వంటి సమస్యను తగ్గించి, కంటి చూపు మెరుగుపరిచి కంటి చూపు సక్రమంగా ఉండటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

## డ్రై నేరేడు పండు లో ఉండే విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది

ఆప్రికాట్స్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఆప్రికాట్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరంలో ఉండే విషపదార్థాలను బయటకు పంపించడానికి ఉపయోగపడుతాయి.

శరీరంలోని కాన్సర్ కారకాలు అయిన ఫ్రీ రాడికల్స్ ని నియంత్రించడానికి చక్కగా సహకరిస్తాయి.

## గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఆప్రికాట్ మంచిది

ఆప్రికాట్ గుండె ఆరోగ్యంగా ఉండానికి చక్కగా ఉపయోగపడుతుంది అలాగే ఆప్రికాట్ లో ఉండే పొటాషియం వలన హార్ట్ బీట్ ని రెగ్యులేట్ చేయడానికి సహకరిస్తుంది. ఎముకలు వాటి పని తీరుని మెరుగుపరుస్తుంది.

ఆప్రికాట్ లో ఉండే కాటచిన్స్ మరియు క్లోరోజెన్స్ వలన 70% ఫ్రీ రాడికల్స్ తొలిగిపోవడం తో పాటు టాక్షిన్స్ అన్ని వెళ్ళి పోవడం జరుగుతుంది. మన శరీరంలోని రసాయన ప్రక్రియలో జరిగే అక్షిడేటివ్ స్ట్రెస్ వలన మన కణజాలం లోని డిఎన్ఏ కి హాని జరిగే అవకాశం ఉంటుంది, ఆప్రికాట్ లో ఉండే విటమిన్ ఏ, ఇ మరియు కె లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి మరియు డిఎన్ఎ ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్ లో ఉండే విటమిన్లు మరియు మినేరల్స్ వలన చర్మ అందంగా కాంతి వంతగా ఉండటానికి మారియు మొటిమలు దూరం చేయడంలో కూడా చక్కగా పనిచేస్తాయి.

**షుగర్ వ్యాదిని సైతం తగ్గించే అద్భుతమైన పండు నేరుడు పండు(ఆప్రికాట్)**

నేరేడు గింజలలో మధుమేహం వ్యాదిని తగ్గించడానికి ఉపయోగపడె ఔషద విలువలు ఉంటాయి. నేరేడు పండును క్రమంగా తీసుకోవడం వలన మరియు నేరేడు పండులోని గింజలను పొడి చేసి చూర్ణం లాగా తీసుకవడం వలన రక్తంలోని చెక్కర స్థాయి తగ్గిపోయి షుగర్ వ్యాది అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాది ఉన్నవారిలో ఇన్సులిన్ సక్రమంగా విడుదల జరగదు ఈ నేరేడు గింజలు రోజు సక్రమంగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ఉత్పత్తి సక్రమనగా జరుగుతుంది.

నేరేడు గింజల చూర్ణాన్ని ఒక మూడు గ్రాముల పాటు మూడు పూటలు తీసుకోవడం వలన ఇన్సులిన్ చక్కగా విడుదల అవడం మరియు విడుదల అయిన ఇన్సులిన్ చక్కగా ఉపయోగకరంగా ఉండటానికి సహకరిస్తుంది. మధుమేహ వ్యాది ఉన్నవారికి ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. దహార్తిని తగ్గించడానికి రోజు నేరేడు పండు తీసుకోవడం లేదా నేరేడు గింజల చూర్ణం తీసుకోవడం ఉత్తమం.

## పైల్స్ ని తగ్గించడానికి నెరుడుపండు

నేరేడు పండు తినడం వలన పైల్స్ తగ్గిపోవడానికి సహకరిస్తాయి నేరేడు పండుకు మాలినాలను దూరం చెసి జీర్ణ సంబందిత సమస్యలను దూరం చేసే గుణం వలన శరీరంలోని మాలినాలను దూరం చేసి ఎటువంటి వ్యర్ధ పదార్థాలు లేకుండా పేగులను శుబ్రపరుస్తాయి మల బద్దకం సమస్యను దూరం చేస్తాయి.

# ఆముదం నూనెతో ఆరోగ్య ప్రయోజనాలు

పూర్వ కాలంలో ఆముదం నూనెను ఎక్కువగా వాడేవారు, కావున మన ఇంట్లో పెద్దల జుట్టు దృడంగా బలంగా పొడువుగా ఉండేది.

ఆముదం నూనె జుట్టు పెరగడానికి చాలా చక్కగా పనిచేస్తుంది ఈ ఆముదం నూనె వారానికి మూడు సార్లు జుట్టుకి పెట్టుకోవడం వలన జుట్టు బాగా పెరిగి చుండ్రు లేకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది.

ఆముదం నూనె జుట్టుకి ఎలా పెట్టుకోవలో తెలుసుకుందాం.

ఆముదం నూనె జుట్టుకి పెట్టుకునేటప్పుడు కొబ్బరి నూనె కూడా కలిపి తీసుకోవాలి. కొబ్బరి ఆయిల్ లో విటమిన్ ఎ మరియు విటమిన్ కె లు కూడా ఉంటాయి.

అయితే ఆముదం నూనె 1 స్పూన్ తీసుకుంటే కొబ్బరి నూనె 2 స్పూన్స్ తీసుకోవాలి ఆముదం నూనె జీగాటగా ఉండటం వలన కొబ్బరి నూనె కలపడం మంచిది.

కొబ్బరి నూనె కాకుండా వేరే ఏ ఇతర నూనె అయిన పెట్టుకోవచ్చు. ఆముదం నూనె మరియు కొబ్బరి నూనె (జుట్టుకి వాడే ఇతర నూనెలు) ఈ రెండు రకాల నూనెలను తీసుకొని బాగా కలిపి జుట్టుకు అంటే తలకు పెట్టాలి, జుట్టు మొదటి బాగానికి అందేలా నూనె పెట్టాలి.

జుట్టుకు నూనె పెట్టిన తరువాత ఐదు నుండి పది నిమిషాల పాటు మర్దన చేయాలి. ఇలా చేయడం వలన తల బాగంలో రక్త ప్రసరణ బాగా జరిగి జుట్టు పెరగడానికి చక్కగా సహాయపడుతుంది

**ఆముదం నూనె ఉపయోగాలు**

ఆముదం నూనె వాడితే చాలా సమస్యలుకు పరిష్కారం దొరుకుతుంది.

సాధారణంగా నులిపురుగు మరియు మలబద్ధకం నివారణ కోసం ఆముదం నూనె ఎక్కువగా వాడుతారు. అయితే నాలుగు స్పూన్స్ కొబ్బరి నూనె తీసుకొని 2 స్పూన్స్ ఆముదం నూనె కలిపి మెత్తని వస్త్రాన్ని అందులో ముంచి పొట్ట మీద రాత్రి అంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వలన ఉదయం వరకు నులి పురుగులు చనిపోతాయి.

ఆముదం నూనె కీళ్ల నొప్పులు తగ్గడానికి మంచి ఔషదంలాగా పని చేస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్న చోట ఆముదం నూనెతో మర్దన చేయాలి. ఆముదం నూనెలో ముంచిన వస్త్రాన్ని నొప్పి ఉన్న చోట ప్లాస్టిక్ కవర్ తో కట్టాలి ఇలా ఒక గంట సేపు ఉంచాలి, ఆ తరువాత ఆ ప్రదేశంలో వేడినీటితో లేదా వేడి వస్తువుని పెట్టి కొద్దిసేపు మర్దన చేయాలి.



ఆముదం నూనె ముఖానికి కూడా పెట్టవచ్చు, ఎండ వల్ల కమిలిపోయి నల్లగా అయిన చర్మం మళ్ళీ మామూలుగా అవ్వాలి అంటే ఆముదం నూనె పూతలాగా పూసి ఒక గంట తరువాత కడగాలి.

ఆముదం నూనె చర్మ సౌందర్యానికి అద్భుత ఔషదం అని చెప్పవచ్చు, ఆముదం నూనెను చర్మం పైన పూతలాగా పూయాలి ఇలా చేయడం వలన చర్మం బిగుతుగా అవ్వడమే కాకుండా ముడతలు కూడా తగ్గుతాయి. ఆముదం చర్మం అడుగున ఉండే కొల్లజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

# ఎండాకాలంలో వ్యాయామం చేస్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి



వర్కవుట్స్

కాలంతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా చేయాల్సిందే. చలికాలమైనా, ఎండాకాలమైనా శరీరానికి ఎప్పుడూ తగిన శ్రమ కల్పించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది చలికాలం రాగానే జిమ్‌లకు వెళ్లడం ప్రారంభిస్తారు, కండలు పెంచాలని వర్కవుట్స్ చేసేస్తుంటారు, ఉదయమే లేచి బ్యాడ్మింటన్ లాంటివి ఆడుతుంటారు. అయితే చలికాలంలో కండలు పెంచాలనుకునే వారు జిమ్ లకు వెళ్తే.. ఎండాకాలంలో బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌లకు వెళ్తారని అనుకుంటారు. ఏది ఏమైనా మీరు సమ్మర్ లో వ్యాయామాలు చేయాలనుకుంటే మాత్రం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఔట్ డోర్ వర్కవుట్స్ చేసే వారు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి. అప్పుడే అన్ని రకాలుగా వ్యాయామం సాఫీగా సాగిపోతుంది. వేసవికాలంలో వ్యాయామం చేయాలనుకుంటే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఎలాంటి నియమాలు పాటిస్తే సమ్మర్‌లో వర్కవుట్స్ సాఫీగా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. సరైన దుస్తులు ఎంచుకోవాలి: సరైన దుస్తులు ఎంచుకోవాలి: ఎండాకాలంలో చెమట ఎక్కువగా వస్తుంది. అందుకే వీలైనంత సౌకర్యంగా ఉండే దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తులు అయితే చెమటను పీల్చుకుంటాయి. చాలా మంది కాటన్ దుస్తులు వేసుకోవాలని చెబుతుంటారు. అయితే కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని బరువుగా మారతాయి. అందుకే వదులుగా ఉండే దుస్తులు ధరించి ఎప్పటికప్పుడు చెమటను తుడుచుకోవాలి. శరీరంలో 50–70 శాతం నీరు ఉంటుంది. వేసవిలో శరీరం సరిగ్గా పని చేయడానికి నీరు చాలా అవసరం. శరీరం నుండి వ్యర్థాలు చెమట, మూత్రం రూపంలో బయటకు వెళ్లిపోతుంది. అలా శరీరంలో నీరు తగ్గుతుంది. దానిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ కు గురవుతాం. అలా కావొద్దంటే రోజూ తగినంత నీరు తాగాలి. చేసే పనిని బట్టి నీరు తాగుతుండాలి. వ్యాయామం చేసేటప్పుడు కూడా మధ్య మధ్యలో నీరు తాగుతుండాలి. వికారం, వాంతులు, మూత్రపిండ వైఫల్యం వంటి డీహైడ్రేషన్ యొక్క కొన్ని తీవ్రమైన ప్రభావాలను నివారించడానికి ఇది సాయం చేస్తుంది. పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం...పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం... శరీరం చెప్పేది వినాలి: శరీరం చెప్పేది వినాలి:



ఎండాకాలం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎండ వేడిమిని తట్టుకోవడం కొంత మందికి చాలా కష్టంగా ఉంటుంది. మీరు వ్యాయామం చేస్తున్నప్పుడైనా శరీరం చూపించే కొన్ని సూచనలను చాలా జాగ్రత్తగా గమనించాలి. విపరీతమైన దాహం, వికారం, తిమ్మిర్లు, నోరు పొడిబారడం లాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే వర్కవుట్స్ ఆపేసి చల్లని ప్రదేశంలో కాసేపు సేదతీరాలి. నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్ లాంటివి తాగిన తర్వాత తిరిగి తేలికపాటి వర్కవుట్స్ చేయవచ్చు.

# చర్మం కాంతివంతం చేసే శెనగపిండి ఫేస్ ప్యాక్



శెనగపిండి ఫేస్ ప్యాక్ ఇది మచ్చలు, మొటిమలు, ఎండ వల్ల నల్లగా మారిన చర్మాన్ని మరియు అనేక చర్మ సమస్యలతో పోరాడుతుంది

శెనగపిండి ఫేస్ ప్యాక్ గురించి చెప్పాలంటే చర్మ సమస్యలను తగ్గించే అద్భుతమైన ఔషధం అని చెప్పవచ్చు శనగపిండిలో సహజంగా మొటిమలను తొలగించే కొన్ని లక్షణాలు ఉన్నాయి మరియు శతాబ్దాలుగా చర్మ సౌందర్యానికి భారతదేశంలో దీనిని మనం ఉపయోగిస్తున్నాము.

శనగపిండిలో ఉండే జింక్ ముఖంపై వచ్చే మొటిమలు కారణమయ్యే ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు అదనపు జిడ్డు (సెబమ్) ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది ఎర్రబడిన చర్మాన్ని తగ్గించి మీ చర్మం నీ అందంగా కాంతివంతంగా చేస్తుంది శెనగపిండి ఫేస్ ప్యాక్

## శెనగపిండి ఫేస్ ప్యాక్ ప్రయోజనాలు

శనగపిండిలో ఆల్కలైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మ సమతుల్యతను కాపాడుతుంది.
చర్మం లోపల ఉండే దుమ్ము మరియు విష పదార్థాలను తొలగిస్తుంది.
ముఖం నుండి అదనపు జిడ్డు తొలగిస్తుంది.
చర్మంపై తేమను సక్రమంగా ఉంచుతుంది.
చర్మాన్ని మృదువుగా చేస్తుంది.
ఇది చర్మ నలుపు ని తగ్గిస్తుంది.
చర్మానికి ప్రకాశవంతమైన అందాన్ని ఇస్తుంది.
ఇది అవాంఛిత జుట్టును తొలగించడంలో సహాయపడుతుంది.

శెనగపిండి ఫేస్ ప్యాక్
కలబంద మరియు శెనగపిండి ఫేస్ ప్యాక్

## కావాల్సినవి

1 టీస్పూన్ శెనగపిండి
1 టీస్పూన్ కలబంద గుజ్జు

## మీరు ఏమి చేయాలి

ముందుగా 1 స్పూన్ శెనగపిండి మరియు కలబంద గుజ్జును తీసుకుని వాటిని మెత్తని పేస్ట్ వచ్చేవరకూ రెండింటినీ బాగా కలపండి. వచ్చిన మిశ్రమాన్ని మీ మొహానికి ఫేస్ ప్యాక్ లాగా రాసుకుని 10–15 నిమిషాలు అలాగే ఉంచండి. చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.


మీరు దీన్ని ఎంత తరచుగా చేయాలి
వారానికి రెండుసార్లు లేదా మూడుసార్లు చేయండి

AP 4PG 04 03 2025 TUESDAY qxp_Layout 1 04-03-2025 05:29 AM Page 4



## స్విమ్ సూట్‌లో సాక్షి అగర్వాల్.. నెవ్వర్ బిఫోర్ గ్లామర్ షోతో బిగ్‌బాస్ బ్యూటీ..!





మెగా రియాలిటీ షో బిగ్‌బాస్ ద్వారా పాపులర్ అయిన నటీనటులు మనదేశంలో ఎంతో మంది ఉన్నారు. వీరిలో అందాల భామ సాక్షి అగర్వాల్ కూడా ఒకరు. నటనతో పాటు అందంతోనూ ఈ అమ్మడు సెగలు రేపుతుంటారు. తమిళనాట క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న సాక్షి అగర్వాల్.. సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటో షూట్‌లతో టాప్ లేపుతుంటారు. తాజాగా ఆమె చేసిన ఫోటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వివరాల్లోకి వెళితే..

20 జూలై 1990న ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్‌లో జన్మించిన సాక్షి అగర్వాల్ చెన్నై, బెంగళూరులలో చదువుకున్నారు. అనంతరం మార్కెటింగ్ కన్సల్టెంట్‌గా కెరీర్ ప్రారంభించిన సాక్షి మాలిక్.. తొలుత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టీసీఎస్‌లో ఉద్యోగం చేశారు. అయితే ఓ ఛారిటీ షో కోసం మోడలింగ్ చేస్తున్న క్రమంలో ఆమె ప్రతిభను గుర్తించిన దర్శకులు పలు వాణిజ్య ప్రకటనల్లో అవకాశాలిచ్చారు. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ సూర్యతో కలిసి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌కు చేసిన యాడ్ ఫిల్మ్ సాక్షి కెరీర్‌ను మలుపు తిప్పింది.

2013లో ఉద్యోగానికి స్వస్తి చెప్పిన సాక్షి మాలిక్.. నటిగా స్థిరపడాలని నిర్ణయించుకున్నారు. తొలుత మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటించిన సాక్షి.. నయనతార – ఆర్యలు నటించిన రాజారాణిలో ఓ చిన్న పాత్రలో మెరిశారు. ఆ తర్వాత కన్నడలో సాఫ్ట్‌వేర్ గండ, యూగన్, తిరుట్టు వీసీడీ తదితర చిత్రాల్లో నటించారు. ఈ క్రమంలో కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన కాలాలో ఆయనకు కూతురిగా అలరించింది. అనంతరం విశ్వాసం, సిండ్రెల్లా, అర్నామనై 3, భఘీరా తదితర చిత్రాల్లో సాక్షి నటించారు. 12 ఏళ్ల కెరీర్‌లో తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో నటించారు సాక్షి అగర్వాల్. ప్రస్తుతం ఆమె గెస్ట్ చాప్టర్ 2, ది నైట్ చిత్రాల్లో నటిస్తున్నారు.

తమిళ బిగ్‌బాస్ సీజన్ 3లో కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చిన సాక్షి అగర్వాల్ .. తన మైండ్ , అందంతో హౌస్‌కు గ్లామర్ సోగసులు అద్దారు. దాదాపు 49 రోజుల పాటు బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న సాక్షి తుది వరకు వెళ్లలేకపోయారు. అయితే బిగ్‌బాస్ ద్వారా ఆమె బుల్లితెర ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే తన చిన్ననాటి స్నేహితుడు నవనీత్‌తో ప్రేమలో పడి, ఆయనను పెళ్లి చేసుకున్నారు సాక్షి. ఈ ఏడాది జనవరి 2న గోవాలోని ఓ విలాసవంతమైన హొటల్‌లో జరిగిన వీరి పెళ్లి వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించింది. ప్రస్తుతం భర్తతో కలిసి హనీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు సాక్షి అగర్వాల్.

సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే సాక్షి అగర్వాల్.. ఎప్పటికప్పుడు తన సినిమాలు, షోలు, ఇతర వ్యక్తిగత వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. తాజాగా బ్లాక్ కలర్ స్విమ్ సూట్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఇంకేందుకు ఆలస్యం సాక్షి అందాలపై మీరూ ఓ లుక్కేయండి.

# అనంత ప్రభ సినిమా

## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

## వెంటాడుతోన్న గేమ్ ఛేంజర్.. దిల్‌రాజుపై కేసు, 350 మంది మూకుమ్మడిగా






గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ – క్రియేటివ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన గేమ్ ఛేంజర్ ఎన్నో అవాంతరాలను దాటుకుని సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే మిక్స్‌డ్ టాక్ కారణంగా ఈ సినిమా దారుణ పరాజయాన్ని మూటకట్టుకుంది. అయినప్పటికీ చరణ్ – శంకర్ క్రేజ్‌తో పడుతూ , లేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అయితే నిర్మాత దిల్‌రాజ్‌కు ఇప్పటికీ గేమ్ ఛేంజర్ షాకుల మీద షాకులిస్తోంది.

గేమ్ ఛేంజర్ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ ముద్దుగుమ్మ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, అంజలి , ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, సునీల్ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దాదాపు రూ.450 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో గేమ్ ఛేంజర్ నిర్మించారు దిల్‌రాజు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న సినిమా కావడంతో పాటు దిగ్గజ దర్శకుడు శంకర్ తన కెరీర్‌లోనే తొలిసారిగా ఓ స్ట్రెయిట్ తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించిన నేపథ్యంలో గేమ్ ఛేంజర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

అయితే మార్నింగ్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్న గేమ్ ఛేంజర్‌కు సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం మరింత దెబ్బ తీసింది. కొందరైతే ఏకంగా గేమ్ ఛేంజర్ హెచ్‌డీ ప్రింట్‌ను తీసి ఆన్‌లైన్‌లో స్ట్రీమింగ్ చేయడంతో ఈ సినిమాపై భారీ ఎఫెక్ట్ పడింది. ఇక సినిమా ఫస్ట్ డే కలెక్షన్స్ విషయంలోనూ దుమారం రేగింది. కావాలని ఫేక్ కలెక్షన్స్ వేశారంటూ సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిసింది. ఈ సినిమాతో నిర్మాత దిల్‌రాజ్ తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు.

గత కొన్నేళ్లుగా సరైన హిట్ లేని దిల్‌రాజు.. ఖర్చుకు వెనుకాడకుండా గేమ్ ఛేంజర్‌ను నిర్మించారు. అయితే ఈ సినిమా అనుకున్న స్థాయిలో సక్సెస్ కాకపోగా ఆయనను పీకల్లోతు అప్పుల్లో ముంచెత్తిందని ఫిలింనగర్ టాక్. మూలిగే నక్క మీద తాటికాయ పడిన చందంగా దిల్‌రాజు నివాసం, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించడం టాలీవుడ్‌లో కలకలం రేపింది. అయితే ఇదే సంక్రాంతికి అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం లాభాల పంట పండించడంతో దిల్‌రాజు కాస్తంత కోలుకున్నారు.

తాజాగా ఈ స్టార్ ప్రొడ్యూసర్‌కు మరో గట్టి షాక్ తగిలింది. తమకు ఇవ్వాల్సిన పేమెంట్ ఇవ్వలేదంటూ దిల్‌రాజుపై కొందరు జూనియర్ ఆర్టిస్టులు కేసు పెట్టారు. గేమ్ ఛేంజర్ సినిమాలో పనిచేసేందుకు 350 మంది ఆర్టిస్టులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరికి రోజుకు రూ.1200 చొప్పున పేమెంట్ ఇస్తామని కో డైరెక్టర్ స్వర్గం శివ హామీ ఇచ్చారట. అయితే సినిమా రిలీజై రోజులు గడుస్తున్నా నేటి వరకు ఆ డబ్బులు చెల్లించకపోవడంతో ఈ 350 మంది జూనియర్ ఆర్టిస్టులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కి తమకు న్యాయం చేయాల్సిందిగా ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారం ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మరి దీనిపై దిల్‌రాజు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నీషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్‌ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com